డా॥ గోల్డ్‌స్టీన్

ఓంశ్రీసాయిరాం

ఈనాడు స్నాతకోత్సవమునకు డా॥ గోల్డ్‌స్టీన్ చీఫ్‌గెస్టుగా రావటం. ఆయన స్వామి దగ్గరుక రావటంచేత అతనిని చులకనగా మీరు చూస్తున్నారేమో. అతను సామాన్యమైనవాడు కాదు. ధనమునందు తక్కువ లేదు. విద్యయందు తక్కువ లేదు. పేరుప్రతిష్ఠలు కలిగినవాడు. అమెరికన్ కౌన్సిల్‌లో ఆయన ఛైర్‌మన్. అతనిలో ఉన్న గుణములు మీలో ఒక్కటైనా లేవు. అతను చాలా గొప్పవాడు. అతని ముందు చెప్పకూడదు. ధనానికి తక్కువ లేదు. ఇట్లా అంటే పడిపోతుందతనికి. ప్రతి నెల వస్తున్నాడు. దేనికోసం వస్తున్నాడు? అతనికి ఆనందం ఉంటున్నాది కనుకనే వస్తున్నాడు. నేను అడిగాను, 'ఎందుకోసం వస్తున్నావు?' అని. "I want bliss. bliss is here not there" అన్నాడు. భార్య, భర్త, కుమారులు. మీకు తెలుసు అతను గొప్ప శ్రీమంతుడు. అతని కుమారుని వివాహం చేయాలనుకుంటే గొప్ప సినీమా యాక్టరు బిడ్డనే తెచ్చారు. వారుకూడా శ్రీమంతులే. అక్కడే ఏ చర్చిలోనైనా చేసుకోవచ్చు కదా. ఎంత గ్ర్యాండ్‌గా చేసుకోవచ్చు. అతనికి ఇష్టము లేదు. ఆ సినీమా యాక్టరు ఇక్కడికే వచ్చింది. తన బిడ్డను తీసుకొని వచ్చింది. ఈయన తన కుమారుని తీసుకొని వచ్చాడు. చిన్న కోర్కెలరూమ్‌లో వివాహము జరిగిపోయింది. ఇప్పుడు కూడా ఆ బిడ్డలు ఎంత ఆనందపడుతున్నారు! రెండవ కుమారుడుకూడా, 'నాన్నా! నాకు అక్కడా ఇక్కడా చేయకూడదు. స్వామి ఎక్కడ చెబుచే అక్కడ చెయ్యాలి' అన్నాడు. ఇతను పది సంవత్సరములనుండి చాలా ప్రయత్నము చేస్తున్నాడు. 'ఏమీ లేదు గోల్డ్‌స్టీన్, అబ్బాయిని ఇక్కడకు తీసుకురా' అన్నాను. వచ్చాడు. ఇక్కడ ఒక అమ్మాయి ఉంటున్నది. వారుకూడా గొప్ప శ్రీమంతులు. మంచి గుణవంతులు. ఆదర్శవంతులు. వీరిద్దరిని పిలిచాను. వారిద్దరిని పిలిచాను. నిశ్చయము చేశాను. ఆవిధంగా వారు ఎంత సుఖాలు పొందుతున్నారో చెప్పటానికి వీలుకాదు. ఇద్దరే కుమారులు. ఆ యిద్దరి కుమారుల వల్ల తాను ఎప్పుడా ఆనందంగానే ఉంటున్నాడు. గుడ్ బాయిస్ ఎలా అయ్యారు? సాయి సంస్థలతో సంబంధము పెట్టుకున్నారు. వారి ఇద్దరి భార్యలు చాలా మంచివారు. పెండ్లి అయి యిక్కడనుండి పోయే సమయములో మన భారతీయులుకూడా అంత బాధపడరు. అమ్మ ఇంటినుండి అత్తవారింటకి పోయే సమయములో చాలా ఏడుస్తారు. మోడరన్ గర్ల్స్ కాదు. పూర్వకాలంలో చాలా బాధపడేవారు. మొన్న ఆ అమ్మాయిని పంపిస్తున్నప్పుడు చాలా ఏడ్చింది. నేను చెప్పాను, ' అబ్బాయిని ఎత్తుకొని రా. అంతవరకు తొందరపడవద్దు' అని ఆశీర్వదించాను. రెండు చేతులతో చేస్తే చాలదు సేవ, నాలుగు చేతులతో చేయాలి. ఇది రైట్, ఇది లెఫ్ట్. లెఫ్ట్ ఎప్పుడూఏ చెడ్డపనులే చేస్తుంది. రైట్ మంచినులే చేస్తుంది. ఆమెకు కొడుకు పుట్టాడు. ఎప్పుడు తీసుకురావాలని అడగటానికి వచ్చాడు. ప్రతివిషయానికి స్వామి ఆజ్ఞ తీసుకొని ఆనందంగా వారు జీవితాన్ని గడుపుతూ వస్తున్నారు. అన్ని దేశాలకు యితనే సాయి ఆర్గనైజేషన్స్‌కు లీడరు. చాలా మంచి వర్కర్. sincere worker, discliplined worker. devotional worker. డ్యూటీ, డిసిప్లిన్, డివోషన్ ఈ మూడూ ఉంటున్నాయి.

సాయికుల్వంత్

22.11.1999.